దెయ్యం

రచన:

శ్రీ యర్రా మురళీకృష్ణమోహన్

నారాయణకు కోరికలు లేకపోలేదు. జీవితంలో ఎక్కువ తృప్తినిచ్చే దాంపత్యసుఖానుభూతికి దూరంగా వుండాలని యేజీవీ కలలో నైనా వూహించడు. కానీ, దారిద్ర్యానికి కట్టుబడ్డ నారాయణ కొంత అయిష్టం చూపించేడు. యౌవనంలో అడుగుపెట్టిన నారాయణ, హృదయంలోని తీరనికోరికలరూపాలకు తట్టుకోలేక 'పెళ్లివద్దు' అని కచ్చితంగా చెప్పలేకపోయాడు.

వదిలేసే మాత్రం, విధి వదిలిపెడుతుందా! వద్దన్నా వినిపించుకోకుండా అయిందనిపించేడు ముసలాడు నారాయణ పెళ్లి. నారాయణకు తెలుసు నేటి ప్రపంచంలో తన విలువ నలభై రూపాయలు సంపాదించేటప్పటికి తల ప్రాణం తోక్కి వస్తుంది దాంతోటి, మూడు ప్రాణులు బతకాలాయె ఈ కరువురోజుల్లో. మొదట తారీఖు వారం వుందనగానే మొదట అప్పులు. జీతం వచ్చేక అవి తీర్చేస్తే బండి నడవదు అందుచేత అవి పాపం పెరిగినట్లు పెరుగుతూనే వుంటాయి. ఇది అతని ఆర్థిక పరిస్థితి ఇక పెళ్ళాడి యేం సుఖాలనుభవించాలి కనుక. పెళ్లాడగానే సరిపోయిందా, పిల్లాపీచు తయారవుతుంది. అందులో దరిద్రుడికి సంతాన వేణుగోపాలం అప్పుడిక నరకం సమీపంలోనే వుంటుంది వాళ్లందరిని పోషించే దెలా అని నారాయణ వుద్దేశ్యం. ముసలాళ్ళవన్నీ చూస్తారా! చస్తామని, ఆ ముచ్చట వుండగానే చూసిపోతామని ముడిపడిందనిపించారు పోనీ కాస్తోకూస్తో వున్నవాడా అంటే, నై నాలుగురోజులు నారాయణ పడుకుంటే ఆ ఇంటి శోభ భగవంతునికే తెలియాలి.

ఎవరేమయినా కాల మాగదుకదా! గ్రుడ్రున సంవత్సరం తిరిగింది నారాయణ పెళ్ళయి. నారాయణ గుండెల్లో రాయి పడ్డంత పనయింది పెళ్లాం ఆడపిల్లని కన్నదని వినగానే. బహుశ తన చెల్లెలి పెళ్లికి తను పడ్డపాట్లు జ్ఞాపకానికివచ్చివుంటాయి. "నాకోసినవాడు నీకోయడా అన్నాడు" ముసలాడు నేను పోతాను నా కెందు కన్నట్టు. "ఆడపిల్లుంటే ఇంటికే అందం" అంది తల్లి మాటవరసకి. ఎవరేమన్నా, కాకిపిల్ల కాకికి ముద్దే కదా! ఎవరే మను కున్నా తన తొలినోముల పంటని చూసుకొని మురిసిపోయేది చంద్రమతి. వాత్సల్యానుసారంగా, అప్పుడప్పుడు నారాయణ పిల్లకి గౌనులూ అవీ కుట్టించి తెచ్చేవాడు.

కాలచక్రానికి విశ్రాంతి లేదు. సంవత్సరాలు దొర్లిపోతున్నాయి. ఎంతోమంది లోకాన్ని విడుస్తున్నారు. అంతకు మరిన్నిరెట్లు అవతరిస్తున్నారు. భవనాలు పూరి గుడిసెలవుతున్నాయి. శాస్త్రాభివృద్ధి విరామంగా జరుగుతూంది దాని ఫలితంగా మానవులు దద్దరిల్లుతున్నారు. ప్రళయ బాంబులు సృష్టిస్తున్నారు— ప్రపంచం మారింది. ధనకాంక్షతో, కృత్రిమాలలో ప్రపంచం కుళ్లిపోతూంది నానాటికి. కాలం మారిందిరా అబ్బాయి అన్నారు జుట్టు నెరిసినవారు. కాలంతోపాటు మనుష్యులు కూడా మారిపోయారు. మధ్య తరగతిమనిషి జీవితం అతి దుర్భరంగా తయారయింది. మానవహృదయాలు మార్దవరహితమవుతున్నాయి. తన్ను తాను పోషించుకోలేని గతికి వచ్చాడు—మానవుడు.

నారాయణ జీవితంలో నలభై సంవత్సరాలు ఖర్చయిపోయాయి. తల్లిదండ్రులస్థానే నారాయణ కిప్పుడు ఆరుగురాడ పిల్లలు, ముగ్గురు మొగపిల్లలు. ఒక ఆడపిల్ల పుట్టిందని వినగానే దిగాలు పడ్డ నారాయణ హృదయం బహుశః బండబారి వుంటుంది. సంతానం పెరిగింది కాని సంపాదన పెరగలేదు. జీతం పెంచమంటే వీల్లేదంటాడు షావుకారు. వున్నగోడు కాస్తా చెడగొట్టుకోకుండా సంసారాన్ని వీధిలోకి తీసుకురాకుండా, గుట్టుగా సంసారభారంలో నారాయణ సతమతమవుతున్నాడు.

ప్రకృతికాంతకు స్వజాతిపై పక్షపాతమెక్కువ. తల్లి పేరెట్టిన పెద్దపిల్ల తాయారు, తరువాత ఏడాది తేడాగా పుట్టిన శకుంతల పెద్దదాని తరువాత నాలుగు నెల్లకే పెద్దదయి కూర్చుంది. నానాఅవస్థలుపడి పెద్దదాని తతంగం అయిందనిపించాడు. నాలుగు నెల్లకే మళ్లా—

గుండె ఆగిపోయినంత పనయింది నారాయణకు. షావుకారువద్ద పద్దులు వ్రాస్తుండగా వచ్చి చెప్పేడు చిట్టోడు. నోరు తెరచి, గుడ్లు తేలవేసి బొమ్మలాగ వుండిపోయాడు. షావుకారు కొడుకు సుబ్బులు "నారాయణా!" అని కేకవేసే టప్పటికి నీరుకమ్మిన గుడ్లతో వెర్రిగా చూస్తూ, తడారిపోయిన కంఠంతో వస్తున్నానండీ అన్నాడు. బహుశ ఎవరికీవినిపించివుండదు. ఎంత పాషాణహృదయుడయినా, ఆనాటి నారాయణ పరిస్థితి చూస్తే హృదయంలో కొంచెంఅయినా దయదలచకపోయి వుండడు. చిట్టోడు తండ్రివంక చూస్తూ బిక్కమొఖం వేసుకొని కూర్చున్నాడు. కొట్టులో సరుకులకు వచ్చిన జనం అంతా మూగజీవాల్లా వుండిపోయారు. సుబ్బులికానాడు నారాయణమీద ఎన్నడూ లేని దయ పుట్టుకొచ్చింది. నారాయణను ప్రక్కగా తీసికెళ్ళి ఇరవైరూపాయలిచ్చి అవసరం తీర్చుకో అన్నాడు. నారాయణ అలానే సందేహంగానే వుండిపోయాడు జీతంలో తెగ్గోస్తాడేమోనని. "జీతంలో తీసుకోనులే నారాయణా" అని సుబ్బులనగానే నారాయణ కళ్లు ఆనందంతో మెరిశాయి. ఎన్నడూ లేనిదయ ఈనాడు కలిగినందుకు, భగవంతుడిదయో, తన కూతురి అదృష్టమో అనుకున్నాడు.

షావుకారి పుణ్యమా అంటూ, ఆచార ప్రకారం జరగవలసింది జరిపేడు నారాయణ. బావనీ చెల్లెల్నీ తీసుకొచ్చాడు. వూళ్లో ఎరుగున్న నలుగురికి, ఇంత అన్నం పెట్టాడా రోజున.

"కన్నెపడుచులున్న ఇంట్లోకి లక్ష్మి రాగోరుతుంది" అన్నారు పెద్దలనేవాళ్లు. "ఇంక అల్లుళ్ళను వెతకాలి" అన్నారు పరిహాస పూర్వకంగా నడివయస్సువాళ్లు.

నాలుగురోజుల తర్వాత బావని సాగనంపుతూ "పెద్దది మీ కోడలే" అన్నాడు నారాయణ.

నరసింహం నవ్వి వూరుకున్నాడు కాదులే అన్నట్టు "మాట్లాడ వేమన్నా మనం చిన్నప్పుడుకూడా అనుకొనేవాళ్ళం" అని చంద్రమతి ఆడబడుచుని కదలేసింది మాటల ధోరణిలో "మాకు కలిగిందేదో ముట్టజెప్పకపోం" అనేసింది. ముట్టజెప్పడం అనగానే నారాయణ గుండె దడదడ లాడింది.

చూస్తుండగానే నాలుగేళ్లు దొర్లిపోయాయి. తాయారుకిప్పుడు పద్దెనిమిదేళ్లు. తెల్లవారి లేస్తే "ఇంకా ఎప్పుడమ్మా బూరె ముక్కలు" అని అననివారిది పాపం. చంద్రమతి ఏదో చెప్పి తప్పించుకొనేది. బాల్యస్నేహితుడు గంగాధరం వగ్గరనుంచి ముఖపరిచయమున్న ప్రతివాడు "అల్లుళ్లను వెతుకుతున్నారా?' 'కట్నా లేమాత్రం పోగుజేశారు" అని అడిగేవాళ్లు. కట్నాలనగానే నారాయణ బెజారెత్తి పోయేవాడు. అందుచేత చాలాసార్లు బావకి కబురంపేడు. ఆయన దగ్గరనుంచి సమాధానం మాత్రం వూడిపడలేదు.

రాత్రి పదింటిదాకా కొట్లో పనిచేసి, పదింటికి కొట్టుమూసి పగలు షావుకారు కొన్న కాయగూరలు వగైరాలు ఆయనింటికి మోసుకెళ్లి, అక్కడనుంచి ఇంటికి వెళ్లేవాడు. నాలుగు చెంబులు దిమ్మరించుకొని, వట్టెడన్నం తిని వెన్నెల్లో నులకమంచంమీద మేనువాల్చి విశ్రాంతి తీసుకొంటూ వుంటే అతనికి తన యౌవనంలోని మధురాతి మధురములయిన రోజులు

ప్రపంచ ప్రఖ్యాత మద్రాసు నశ్యం

★ ★

నాణ్యతయే దానిఘనత

ఒకసారి కొంటే తిరిగి వదలిపెట్టరు

★ ★

నశ్యములలో ఉత్తమమైనది పట్నం నశ్యమే. కాని అత్యుత్తమమైనది, అందరూ కోరునది, కారం, నాణ్యత, సువాసన గలది. అప్పాదురై నశ్యమే.

అ. అప్పాదురై ముదలియార్ & సన్

ఆచారప్పన్ వీధి, పోస్టుబాక్సు నెం. 189, మద్రాసు-1.

జ్ఞప్తికి వచ్చేవి. వున్నంతలో బతికేవారు, వేరేచింత లేకుండా. ఇప్పుడో గంపెడంత సంసారం. రాబడి తక్కువ ఖర్చెక్కువ. ఇప్పుడు తాను చేయవలసింది చాలావుంది. ఆరుగురాడపిల్లలు. అప్పుడే ఇద్దరు పెద్దవాళ్ళయి కూర్చున్నారు. ప్రస్తుతంలో ఒక్కర్తె పెళ్ళయినా చెయ్యకపోతే కాకిమూకల గోల భరించరానిదిగా తయారయింది. తన కూతురికి ఇష్టంవచ్చినప్పుడు పెళ్లిచేస్తాడు. వాళ్లందరికి ఎందుకు అనుకునేవాడు. సంఘం బాధ భరించరానిదయి పోయింది. ఎద్దుపుండు కాకెక్కమి నెప్పి? బావగారి వూరువెళ్లి ఏదోసంగతి తేల్చుకొద్దామని నిశ్చయించుకున్నాడు.

షావుకార్ని బతిమలాడి రెండురోజులు సెలవుతీసుకొని బావదగ్గరకు బయలుదేరాడు. ఎప్పుడూ రానివాడొచ్చాడని నరిసింహం చాలా గౌరవంగానే చూశాడు. ఆరాత్రి భోజనాలయ్యాక పెళ్లిమాట కదిపేడు.

“మీ కిరుగనిదే మున్నది. ఏమంటారు” అన్నాడు.

“మా శంకరాని కప్పుడే పెళ్ళేమిటోయి. ఎవరేనా వింటే నవ్విపోతారు” అన్నాడు మీ అమ్మాయిని చేసుకోము అని చెప్పలేక.

“మీ అబ్బాయి మీ కెప్పుడూ చిన్నవాడే. నాలుగేళ్లయింది పెద్దది పెద్దదయి ఎవరు చూసినా పెళ్లెప్పుడనేవారే అంచేత త్వరలో చేసేద్దామని ఇలా వచ్చాను” అన్నాడు.

నరసింహం బెల్లంకొట్టినరాయిలా అలానే వుండిపోయాడు.

ఇంతసేపునుంచి తలుపు వెనకనించి చెవులు ఇటు పారేసి వింటూన్న నరసింహం ఇల్లాలు మొగుడు మాట్లాడకపోవటం చూసి “మీ అమ్మాయిని చేసుకోవటం నువ్విచ్చే కట్నంపై ఆధారపడి వుంటుంది” అన్నది సగౌరవంగా, ముసుకులో గుద్దులాటెందుకని అన్నగారితో.

నారాయణ హృదయంమీంచి మెయిలు కెనడియన్ ఇంజన్‌తో పరిగెత్తింది. నారాయణ పెళ్లాంమాట దాటినడిచే ఘటం కాదు. అందుచేత నారాయణ ఆశ నిరాశ చేసుకున్నాడు. ‘కష్టేఫలీ’ అన్న పెద్దల సుద్దులు జ్ఞాపకానికి వచ్చినాయి “మా పరిస్థితి మీకు తెలియందికాదు కదా అమ్మా ఆప్తబంధువులు మీరే కట్నాలు కావాలంటే ఇతరు లడగటానికి వచ్చిందా? నేనేమీ కట్నం ఈయలేను. పెళ్లికివచ్చిన వాళ్ళకింత పప్పూఅన్నమూ పెట్టగలను” అన్నాడు దీనాతిదీనంగా.

“అయ్యో! సంబడమూ! ఇంతా పిల్లని చేసుకోమని వచ్చి ఇదా చెప్పేది. మంచిమాటే. అంత గతిలేనివాళ్లి మనుకున్నామేము. బాంధువులయితే మటుకు అంత తేరగా చేసుకుంటారా? వెయ్యిన్నూటపదహార్లు ఇస్తామనివస్తే కాదన్నారు యీయన. రెండువేలయితే ఏమో అనుకోవచ్చు, ఆడబడుచులాంఛనాలూ వెండిచెంబూ, పళ్లెం కాకుండాను” అందా గృహిణి దీర్ఘాలు తీస్తూ చేతులు తిప్పుకుంటూను.

“అమ్మ! ఇంటిల్లెపాటి రెండుపూటలా తింటానికే సరిపోని జీతంలో కట్నాలెక్కడ నుంచి తెచ్చేది. నీవు నేను అన్నగార్నని, నీకుండాలిగాని; కట్నాలు కావాలి, లాంఛనాలు కావాలి అంటే మన ప్రేమ, బంధుత్వము కేవలం పాడు డబ్బుకోసం నశించిపోవలసిందేనా! బావకూడా మాట్లాడటంలేదు. నువ్వు సరే అంటే ఆయన కాదనలేడు.” అని చెప్పిచూశాడు నారాయణ. ఏమీ ప్రయోజనం కనపడలేదు. నిష్కర్షగా చెప్పివేసింది వీలు లేదని ఆ మహాఇల్లాలు.

కొడుకు పెళ్ళితో తన కేమీ సంబంధం లేనట్టు నరిసింహం కిమన్నాస్తిగా వూరుకున్నాడు. “అతనుమాత్రం పెళ్ళాంమాట కాదంటాడా” అని నారాయణ ఆశలు ఆరిపోగా ఆరాత్రే బరువెక్కిన హృదయంతోను, నీరుకమ్మిన గుడ్లతోను బయలుదేరాడు.

“ఇప్పుడెక్కడికి వెళతారు. అప్పుడే అర్ధరాత్రి అవ్వచ్చింది. రేపు ప్రొద్దున్నే బయలుదేరవచ్చు” అన్నాడు నరసింహం మాటవరసకి, ఆమాత్రంకూడా అనకపోతే బాగుండదని. “అక్కరకురాని చుట్టము...” అని తను చిన్నప్పుడు చదివిన పద్యం జ్ఞాపకానికి వచ్చి నారాయణ బయలుదేరి కదలిపోయాడు అక్కడనుంచి.

మేనరికమాశ తీరిపోయింది నారాయణకు. ఎరుగున్నవాళ్లందరితోను చెప్పాడు ఎక్కడయినా సంబంధం చూడమని. “మేనరిక మున్నదన్నారుగా?” “అయినా-కట్నం ఏమాత్రం?” ఇలా అడిగేవారు. కట్నం ఏమాత్రం అనగానే నారాయణ బెల్లంకొట్టిన రాయిలా అయిపోయేవాడు. కంఠంలో తడి ఆరిపోయేది. ఏదో చెబుదామనుకున్నప్పటికి నోటిలోంచి మాట వూడిపడేది కాదు.

మేనరికం అలా మండిపోయింది. ఎవరినడిగినా కట్నాలు-కట్నాలు-ఏమాత్రం - అనేవారే కాని మరోప్రశ్న లేదు. ఇంకేం దారి? నారాయణకు భవిష్యత్తు చీకటిమయమయిపోయింది.

“భగవంతుడా! దయామయుడన్నారే నిన్ను. ఆప్తరక్షకుడవటకూడా. ఇది న్యాయమా స్వామీ. నేనేం పాపం చేశానని నా కారుగు రాడపిల్లల నిచ్చేవు.” అని విలపించేవాడు. చివరికీ మనోవ్యధతో కృశించి కృంగిపోతున్నాడు నారాయణ.

దయామయుడైన భగవంతుడు నారాయణ దీనాలాపాలు విన్నాడేమో మరి. ఒకరోజున నారాయణ బాల్యస్నేహితుడు సుబ్బయ్య చెప్పాడు “వెంకటరెడ్డిగారబ్బాయి పెళ్ళికున్నాడని.” వెంకటరెడ్డి నిజానికి ధర్మరాజులాటివాడు. వెళ్ళిచూడు అన్నాడు నారాయణతో షావుకారు.

నారాయణ పరిగెత్తాడు. ఈ సంబంధం కుదిరితే తిరుపతికొండకు వెళ్తానన్నాడు. సత్యనారాయణ వ్రతం చేస్తానన్నాడు. ఇలా అనేకం అనుకుంటూ వెళ్లాడు నారాయణ.

ఎంతో మర్యాదగా ఆహ్వానించేడు వెంకటరెడ్డి నిజానికి వెంకటరెడ్డి ధర్మరాజు లాటివాడే. అయితే చుట్టూ వున్నవి దుష్టగ్రహాలు. మాసినగడ్డం, మాసికలతోనిండిన గుడ్డతో వున్న నారాయణను చూచి వెంకటరెడ్డి అసహ్యించుకోలేదు సరికదా జాలి కలిగింది. వచ్చిన పనేమిటని అడిగాడు.

“మీ...”అని మింగేశాడు నారాయణ.

“ఏమిటన్నారు” అన్నాడు రెడ్డి.

“మీ అబ్బాయి—”అని మళ్ళీ గొణిగాడు నారాయణ.

“చల్లకువచ్చి ముంత దాచటమెందుకు చెప్పండి” అన్నాడు రెడ్డి.

“మీ అబ్బాయికి మా అమ్మాయిని...”

“అలాగే చూద్దాం.” అనేశాడు వెంకట

శతమూలికాదిలేహ్యము

లోహభ్రకసింధూరముతో సహా సేవించిన సమస్తసుఖవ్యాధులు, ఎలుపు తెలుపు మచ్చలు, బగ్గలు నపుంసకత్వము నివారించి వీర్యవృద్ధి, బలము, నరముల పటుత్వము కలుగజేయును స్త్రీలబుతుశూలలు, కుసుమరోగములు, నష్టసంతానము నివారించి మంచిసంతానము కలుగజేయును. 40 దినములకు మందు రు 18.

శ్రీ భుజంగరాజ్వైద్యశాల

తాళ్ళరేవు, తూర్పు గోదావరి జిల్లా.

రెడ్డి ఆలోచించకుండానే

నారాయణ హృదయంలో ఆశాంకురం నాటుకొంది. కాని ఎంతోసేపు పట్టలేదు. అది నశించేందుకు.

"పిల్లవాడికేదయినా ఉద్యోగం ఇప్పించి చేసుకోండి" అన్నాడు రెడ్డి.

ఏడిసినట్టే వుంది ఉద్యోగం ఇచ్చే స్థితిలో వుంటే తనకీ గతేం కాలె కర్మం. "అలాగా! చూస్తానులెండి. మళ్లీ కలుసుకుంటాగా!" అని లేచి గుమ్మందాకా వెళ్ళి మళ్ళీ ఏదో జ్ఞాపకంవచ్చి వెనక్కి తిరిగివచ్చి "అన్నట్టు అబ్బాయి ఏం చదువుకున్నాడన్నారు."

"ఆ! ఎంతోనా తరుడుఫారం ఫేలయి వూరుకున్నాడు" వెంటనే మళ్లీ మాట్లాడకుండా వెళ్లిపోయాడు నారాయణ. థర్డు ఫారం ఫేలయినవాడికి ఉద్యోగమేమిటి... అయినా, నేనా ఇప్పించేది చాల బాగుంది బి. ఏలు, ఎమ్. ఏలు ప్యాసయి ఉద్యోగాలు లేక ఏడుస్తున్న వాళ్లు ఏడుస్తుండగా వీడికి వుద్యోగం ఏమిటి?" అనుకున్నాడు నారాయణ.

బి. ఎ. బి. ఎల్. పాసయి, ప్లీడరీ పెట్టుకోనేందుకు డబ్బులేక ఒకవేళ పెట్టుకొన్నా నాలుగయిదేళ్లదాకా నూట్లు ఇస్త్రీకన్నా డబ్బులురావని, టైపిస్టుగా చేరి నెలకి అతురాలా అరవై రూపాయలు సంపాదిస్తున్నాడని చెప్పిన షావుకారు మాటలు జ్ఞాపకానికివచ్చి, నారాయణ ఆశ పటాపంచలైపోయింది.



నారాయణ జరిగినదంతా షావుకారుతో చెప్పాడు. షావుకారు కాసేపాలోచించి "నేను స్కూలుఫైనల్ చదువుకొనేటప్పటి స్నేహితుడొకడు ఇప్పుడు ఈవూరి పోస్టుమేస్టరుగా వచ్చాడు. చెప్పిచూస్తాను. ఏ పోస్టుమేన్ ఉద్యోగంఅయినా ఇప్పిస్తాడు ఆపైన నీ అదృష్టం" అనేసి వూరుకున్నాడు.

ఆ మరునాడు సెట్టి రామారావుని తీసుకొని తన పాతస్నేహితుని దగ్గరకు వెళ్లి అంతా వివరించి ఎలాగయినా ఏదో వొక ఉద్యోగం ఇప్పించాలని ప్రాథేయపడ్డాడు. పోస్టుమాస్టర్, తన స్నేహితుని రికమండేషన్ వల్లనయితేనేమి, పోస్టుమేన్ అవసరముండయితేనేమి, రామారావుని ఆతక్షణం పోస్టుమేన్‌గా, ఆ వూళ్లోనే వేసినట్టుగా ఆర్డర్స ఇచ్చాడు.

"నారాయణా! ఈవాళ ఆ పోస్టుమేస్టర్ వద్ద ప్రాథేయపడినట్టుగా నా జన్మలో నే నెవరిదగ్గరా అలా ప్రాథేయపడలేదు నిన్ను చూసి అలా చేయవలసి వచ్చింది. చెప్పినందుకు కాదనకుండా పని ఇచ్చేడు. మంచివాడు" అన్నాడు షావుకారు నారాయణతో.

భగవంతుడు ఈనాటికయినా దయచూపించేడు అనుకొని నారాయణ కులాసాగా ఆ రోజు గడిపేడు. పోస్టల్ వాళ్ల పుణ్యమా అని బి. ఎ. కన్నా ఎక్కువగా సంపాదిస్తున్నాడు రామారావు. నారాయణ అమ్మయ్య అనుకున్నాడు. ఇక పెళ్ళే తరువాయి.

కాని విధి బలీయమయినది పెళ్ళికొడుకు, వెంకటరెడ్డి, అంగీకరించారు కాని, ఆడ శిఖండీలు పడనివ్వలేదు. "నిత్తేపంలా నెలకి 60 రు. తెచ్చుకుంటున్నాడు. ఇంకే సంబంధమయినా అయితే షుమారు రెండువేలకి తక్కువ రావు కదా! పైగా చిన్న అమ్మాయి పెళ్లి చేయాలి. ఎదిగి కూర్చుంది. దానికి కట్నం ఎక్కడనుంచి తెస్తారు. దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి. ఇప్పుడు కాకపోతే మరెప్పుడు వెనకవేస్తారు నాలుగురాళ్లు" అంటూ దీర్ఘాలుతీస్తూ రెడ్డిభార్య అనేటప్పటికి రెడ్డిగాని, రామారావు కాని కాదనలేకపోయారు.

నారాయణ హతాశుడై వెళ్లిపోయాడు. కొంచెం ఇంచుమించుగా పిచ్చివాడయ్యేడు. మాసిన గడ్డం, చిరిగి మసిగుడ్డలైన బట్టలు, తనలోనే తాను మాట్లాడుకోవటం ఇవన్నీ చూచి నారాయణకు పిచ్చెక్కుతుందనుకున్నారు ఎరుగున్న వాళ్లంతా.

"ఎంత పని చేశాడు వుండాకోరు" అని శెట్టి పళ్లు కొరికాడు. "ఇంత ఘోరమా! ఇంత అన్యాయమా!" అని ప్రజలు ముక్కుమీద వేలేసుకున్నారు. ఎవరేమంటే ఏం లాభం అందరిలాగే ఈ సమయంలో నారాయణకు తోడు పడేవాడు నిజంగా వున్నాడా? అనే సందేహం వచ్చింది.

పదిరోజుల తర్వాత తెలిసింది, ఎవరో రెండువేల అయదువందలకు మాట్లాడుకొని, అయిదువందలుబజానా ఇచ్చివెళ్లారని ఆతరువాత నెల్లాళ్లకి రామారావు పెళ్లయింది. వూరేగింపు నారాయణ గుమ్మం ముందుగానే వెళ్ళింది. నారాయణ గుమ్మంముందు రామారావు పెళ్లికూతురులా తలవంచుకున్నాడు. ఎవరూ అది గమనించనే లేదు. నారాయణ హృదయం చేత్తో కెలికినట్టయింది. విచారించి లాభం లేదని ఇప్పటికతని కర్థమయింది.

నారాయణ వరాన్వేషణ మానలేదు— ఎలా మానగలడు? ఎలాగో తెలిసింది తాపీ సుబ్బారెడ్డికొడుకు పెళ్లి ఈడువాడని. నారాయణకి తెలుసు సుబ్బారెడ్డి కుటుంబం సంగతి. సుబ్బారెడ్డి అరవైయోపడిలోవాడు అతనికో కూతురు, కొడుకు పెళ్లికి వున్నారు. అతనికి తాపీ పనుంటే రెండురూపాయిలొస్తాయి, లేనినాడు మూడంకేసి పడుకోవలసిందే. అయినా నారాయణకి ఎలితి కనపడలేదు. అల్లుడు తాపీవాడని కించపడలేదు. కట్నాల ప్రసక్తి రాదని గట్టిగా నమ్మేడు. ఆ సాయంత్రం నాలుగుగంటలవేళ "ఎప్పుడు తిరుగుతూవురసే కొట్లో చూసే దెవరు" అంటూన్న షావుకారుని బతిమాలుకొని సుబ్బారాయుడింటికి బయలుదేరాడు. వెళ్లీవెళ్లడంలోనే ముసుగులో గుద్దులాటెందుకని "మా పెద్ద అమ్మాయిని, మీ అబ్బాయికిస్తే బాగుంటుంది. మన ఇద్దరం ఒకలాగే వున్నాం. ఆ యిద్దరికీ జోడు కూడా బాగుంది" అన్నాడు.

(46-వ పేజీ చూడండి)

రత్నపురుషవేషం

ధాతు నష్టమును హరించును. అత్యుష్ణము. నరముల బలహీనత, గుండెదడ, అతిమూత్రము మొ॥ మేహవ్యాధులను హరించి మిక్కిలి బలమును, కాంతిని, మనోత్సాహము నిచ్చును. అనేక యోగ్యతా పత్రములుగలవు. డబ్బా రు. 2/- పోస్టేజి 0-14-0,

ఇండియన్ మెడిసన్ హౌస్,
లక్ష్మీటాకీసు రోడ్డు - విజయవాడ-2.

దెయ్యం

(12-వ పేజీ తరువాయి)

సుబ్బారెడ్డి సంతోషించాడు. కాని ఊ, అ, అని నళిగాడు.

"నీ ఉద్దేశం ఏమిటో సరిగా చెప్పు" అని నారాయణ తెగేసి అడిగాడు.

"ఆ! ఏమీ లేదు చింతలపూడిదగ్గర ఏదో పల్లెటూరంట మొన్న వాళ్ళొచ్చారు. పిల ఎర్రగా చక్కగా వుంటుంది వాళ్ళు రు. 250 కట్నం ఇస్తామన్నారు. వాళ్ళకేగాటా చెప్పనే లేదు. మరి నీమాటేమిటి చెప్పు" అన్నాడు ముసలాడు ఆశగా.

ఆమాట వినేటప్పటికి నారాయణకు కాళ్ళక్రిందభూమి కదలిపోయినట్లయింది నారాయణ ముఖం కందగడ్డలా తయారయింది. కళ్ళు చింతనిప్పుల్లా మెరుస్తున్నాయి. తనెక్కడవున్నాడో తనకే తెలియదు. వళ్ళు తెలియని ఆవేశంతో సుబ్బారెడ్డి కంఠం రెండుచేతులతో పట్టుకొని "దౌర్భాగ్యుడా! నీకూ కట్నం కావాలీ! కూలివాడికి, ఏరోజు కూలితెస్తే ఆరోజు తిండికి వుండేవాడికి కట్నం కావాలేం?" అని కంఠం గట్టిగా నొక్కేశాడు. ముసలాడి గోలకు ఇరుగుపొరుగువారంతా పరుగెత్తుకొచ్చారు నలుగు రయిదుగురువచ్చి నారాయణని పట్టుకొనేదాకా నారాయణకి తా నేమిచేసింది తెలియనే లేదు. ముసలాడికి కాసిన్ని చన్నీళ్లు పట్టేరు కాని అప్పటికే అతని ప్రాణాలు గాలిలో కలిసి చాలసేపయింది.

ఆమరునాడు పత్రికలో పడింది "నారాయణ అనే వ్యక్తి తన కూతురుని చేసుకోమని అడిగితే కట్నం ఇమ్మన్నాడని, సుబ్బారెడ్డి అనే ఇతన్ని కంఠం పిసికిచంపాడు" అని.

మరి నాలుగు నెలల తరువాత, తిరిగి పత్రికలో ఇలా వ్రాసేరు. "కట్నం ఇమ్మన్నందుకు గాను గొంతుక పిసికి చంపిన నేరానికి నారాయణ అనే వ్యక్తికి ఉరి శిక్ష విధించబడింది"

ఆ తరువాత నారాయణ దెయ్యం అయినాడని, వెంకటరెడ్డి కుటుంబాన్ని హింసిస్తున్నాడని, కట్నాలడిగే వాళ్ళందరికీ కనపడి భయపెడ్తున్నాడని ఆ వూరి ప్రజలంతా అనుకుంటారు. ★

పుట్టిన రోజు

(18-వ పేజీ తరువాయి)

యిష్టానికి లోబడి సంచరించండి రేపటి నుంచీ మీ అధికారం మీరు యథాప్రకారం చెలాయించొచ్చు ఈ వాళ నాకు పుట్టిన బుద్ధికి క్షమించండి.'

చివరివాక్యం వుచ్చరించేప్పుడు కన్నీరు కార్చటం ఆమెకు తప్పని సరయింది. ఆ వాక్యం ఆమె పూర్వపు బానిసత్వాన్ని ఆమెకు అంటగట్టింది. ఆమె కళ్ళుకూడా క్షమార్పణ వేడుకొంటున్నాయి

సీతమ్మ మాటలు స్వార్థపరుడైన సుబ్బయ్య మనస్సుమీద ఏమాత్రంకూడా పని చెయ్యలేదనే చెప్పాలి. ఆమె క్షమార్పణ వేడటం వల్ల పోయిన ధైర్యంమాత్రం తిరిగొచ్చింది. మళ్లీ ఆమెను యథాప్రకారం కీలుబొమ్మగా చెయ్యవచ్చునన్న సంగతి తట్టగానే విషంతో కూడిన చిన్న నవ్వు నవ్వాడు.

సీతమ్మ వంటింట్లోకి వెళ్లి పళ్లెంనిండా రకరకాల పదార్థాలుపెట్టి తీసుకువచ్చి వడ్డించింది. వాటిల్లో చెప్పతగినవి యివి: బంగాళాదుంప కూర, గోంగూర పచ్చడి, పెసరట్లూ, మైసూరుపాక్ ఇవంటే సుబ్బయ్యకు చచ్చేటంత యిష్టం. అనుకోకుండా యివన్నీ వొచ్చిపడేటప్పటికి అంతా అయోమయం అయిపోయింది సుబ్బయ్యకి. ఏదో మాట్లాడాలనుకున్నాడు. కాని ఏమి మాట్లాడాలో తోచక సీతమ్మవైపు సద్దప్పగించి చూస్తున్నాడు.

సీతమ్మ మళ్లీ వంటింట్లోకి వెళ్లింది. ఈసారి ఏం తీసుకువస్తుందా అని సుబ్బయ్య ఎదురుచూస్తున్నాడు. గిన్నెతో పులుసు తీసుకువచ్చి కంచం పక్కన పెట్టింది.

"ఏమిటిది?" ఏదోఒకటి మాట్లాడాలని అడిగాడు.

"ఉల్లిపాయల పప్పుపులుసు."

"అయితే నిన్ను క్షమించక తప్పదన్నమాట." ★

జారుడుబారి

(2)-వ పేజీ తరువాయి)

న్నారు శ్రీపతికి లక్షలున్నయ్ కాబట్టి కార్లలో తిరుగుతూ, పంకాల క్రింద మసలుకుంటుంటాడు. తెలివితేటలు, పెద్ద పెద్ద చదువులు డబ్బు ముందు దిగదుడుపే ననుకున్నాడు దాంతో ఏదో ఉద్రేకం వచ్చింది. కూలీలకు నాయకత్వం వహించాడు.

మధిర సుబ్బన్న దీక్షిత కవి ప్రణీత

కాశీమజిలీ కథలు

మొదటినుండి 12 భాగములు

కాదంబరి పునర్ముద్రితములైనవి

వెల ఒక్కొక్క భాగము రు 4/-   కాదంబరి రు 2/-

మధిర శివరామకృష్ణశాస్త్రి

ఉల్లితోట వీధి : : రాజమండ్రి